


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 43 | శనివారం 8 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 43 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 SATURDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు



అమరావతి : వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. రంగన్న ఊపిరితిత్తుల వ్యాధితో మరణించాడని ఆయన భార్య చెబుతున్నప్పటికీ, పలు వైపుల నుంచి అను మానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, ముఖ్యమంత్రి చంద్రబా బు కూడా రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇవాళ ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వాచ్ మన్ రంగన్న మృతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ సాక్షులు ఇదే విధంగా మరణిస్తూ వచ్చారని... ఇప్పుడు వివేకా హత్య కేసులో అలాంటి పరిణామాలే కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. కాగా, వివేకా హత్య జరిగినప్పుడు జగన్, వైఎస్ భారతిలను కారులో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించాడన్న విషయం, వివేకా హత్య గురించి కారులో జగన్, భారతి మాట్లాడుకున్న మాటలను ఆ డ్రైవర్ విన్నాడని, ఆ తర్వాత అనుమానాస్పదంగా మృతి చెందాడంటూ గతంలో జరిగిన ప్రచారంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వివేకా వ్యవహారానికి సంబంధించి ఇప్పటిదాకా ఏడుగురు మరణించారని కూడా చర్చ జరిగింది. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాను అనేకసార్లు చెబుతున్నానని గుర్తుచేశారు. కాగా, వాచ్ మన్ రంగన్న మృతి వెనుక పోలీసుల హస్తం ఉందంటూ వచ్చిన వార్తలపై డీజీపీ స్పందించారు. డీజీపీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రంగన్న మృతిలో అనుమానాలు ఉన్న మాట నిజమేనని, పోలీసుల విచారణలోనూ ఆ విషయం స్పష్టమైందని అన్నారు.

# టాటా రెన్యువబుల్ ఎనర్జీతో ఏపి ప్రభుత్వం కీలక ఒప్పందం




**అమరావతి,** భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో పేరెన్నికగన్న టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకారం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఎపి ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఎపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయు పై సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు. ఈ ఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7 వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సుమారు రూ. 49వేల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. దీంతో రాష్ట్రంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల్లో టాటా రెన్యువబుల్ ఎనర్జీ అగ్రస్థానంలో నిలవనుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు దోహదపడటమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తూ వారి జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా టాటా రెన్యువబుల్ కు ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్స్ఫర్మేషన్ ను వేగవంతం చేయాలన్న సిఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యూవబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఎపి ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను ఎంఓయు దోహదపడుతుంది. క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతం చేయాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రంలో రానున్న అయిదేళ్లలో క్లీన్ ఎనర్జీ రంగంలో రూ .10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. స్థలం గుర్తింపు, మౌలిక సదుపాయాల కల్పనలో టాటా రెన్యువబుల్ సంస్థకు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ మద్దతునిస్తుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. భారతదేశం క్లీన్ ఎనర్జీ మిషన్‌కు మద్దతు ఇవ్వడంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు. టాటా రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సిఇఓ %డ% మేనేజింగ్ డైరెక్టర్ దీపేష్ నందా మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఎపి ప్రభుత్వ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో మా నైపుణ్యం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు ఈ ఒప్పందం మద్దతునిస్తుంది. 7గిగా వాట్ల వరకు స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం వల్ల పునరుత్పాదక ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ స్థానం మరింత బలోపేతమవుతుంది. భారతదేశ పునరుత్పాదక ఇంధనరంగంలో స్థిరమైన లక్ష్యాలకు దోహదపడుతుంది. రాష్ట్ర సామాజిక-ఆర్థిక వృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు సహాయకారిగా నిలుస్తుందని దీపేష్ నందా చెప్పారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సిఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహెర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, NREDCAP ఎండి కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ (విండ్ అండ్ సోలార్) కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ భార్య, పిల్లలను అవమానించారు!

### పోసాని కృష్ణమురళి అరెస్టుపై సీపీఐ నేత రామకృష్ణ



అమరావతి: ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అరెస్టు చేయడం తప్పేమీ కాదని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. పవన్ కల్యాణ్ భార్య, పిల్లలను అవమానించేలా పోసాని మాట్లాడారని గుర్తు చేశారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన అలాంటి వారికి ఎవరూ మద్దతు ఇవ్వకూడదని అన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.పోసాని గతంలో చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. పోసాని కేవలం సినిమా నటుడు మాత్రమే కాదని, మాటల రచయిత, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వ్యక్తి అని తెలిపారు. అలాంటి వ్యక్తి అంతలా దిగజారి నీచంగా మాట్లాడటం సరికాదన్నారు. అలాంటి మాటలు ఏ పార్టీలో ఉన్నవారు చేసినా తప్పే అవుతుందని ఆయన అన్నారు.పవన్ కల్యాణ్ మీద కోపం ఉంటే ఆయనను విమర్శించడంలో తప్పులేదని, కానీ ఆయన భార్యను, పిల్లలను అవమానించేలా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దిగజారి మాట్లాడిన పోసానిని, ఆయనలాంటి వ్యక్తులకు ఎవరు అండగా నిలబడ్డా అది పొరపాటు అవుతుందన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు పరస్పర విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత విమర్శలు, అందులోనూ మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఆక్షేపనీయమన్నారు.

## నిమ్మల అనారోగ్యం అంశాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించిన మంత్రి లోకేశ్



అమరావతి: మంత్రి నిమ్మల రామానాయుడు జ్వరంతో బాధపడుతూనే అసెంబ్లీ సమావేశా లకు హాజరవుతుండడం పట్ల నారా లోకేశ్ స్పందించారు. ఇప్పటికే లాబీలో కలిసినప్పుడు, వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని నిమ్మలకు లోకేశ్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక విశ్రాంతి తీసుకుంటానని నిమ్మల బదులిచ్చారు. ఇదే అంశాన్ని లోకేశ్ అసెంబ్లీలోనూ ప్రస్తావిం చారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చైర్ లో ఉన్న సమయంలో లోకేశ్ మాట్లాడుతూ... అధ్యక్షా... మంత్రి నిమ్మల గారు అనారోగ్యంతో బాధపడుతున్నారు... ఆయననువిశ్రాంతి తీసుకోమని చెబితే వినిపించుకోవడం లేదు... మీరు రూలింగ్ ఇస్తేనైనా ఆయన విశ్రాంతి తీసుకుంటారేమో అధ్యక్షా. రెండ్రోజులు విశ్రాంతి తీసుకుని కోలుకున్నాకే సభకు రండి అని చెప్పాను... ఆయన పట్టించుకోవ డంలేదు... మీరైనా చెప్పండి అధ్యక్షా. ఇది నిజంగా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం" అని లోకేశ్ పేర్కొన్నారు. అటు... బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు కూడా ఇదే అభిప్రా యం వ్యక్తం చేశారు. జ్వరం వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోకుండా సభకు రావడం సబబు కాదు అధ్యక్షా... మీరు రూలింగ్ ఇచ్చి మా అందరి తరఫున నిమ్మలకు విన్నవి ంచాలి అని పేర్కొన్నారు. కాగా, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మంత్రి నిమ్మలను ఉద్దేశించి 'పని రాక్షసుడు' అని అభివర్ణించారు.

## నటుడు పోసానికి బెయిల్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ : సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరైంది. ఓబులవారిపల్లి పీఎస్ లో పోసానిపై నమోదైన కేసులో కడప మొబైల్ కోర్టు ఆయనకి బెయిల్ మంజూరు చేసింది. పోసాని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన పిటిషన్ ను న్యాయస్థానం కొట్టి వేసింది. అయితే, నరసరావుపేట, ఆదోని కోర్టుల్లోనూ బెయిల్ వస్తేనే పోసాని బయటకు వచ్చే అవకాశం ఉంటుంది.

## ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సీ స్థానానికి కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటించబడిన ఐదు శాసన మండలి సభ్యుల (ఎమ్మెల్సీ ) ఎన్నికకు కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి మరియు రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన ఆయనతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ మరియు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. కొణిదెల నాగబాబు తన నామినేషన్ పత్రంతో పాటు 'బి' ఫార్ము, అఫడవిట్, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆ నావినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదము ప్రకారం ఆయనచే ప్రతిజ్ఞ చేయించారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నావినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

## నన్ను మేడం అని పిలవొద్దు: నారా భువనేశ్వరి

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు భార్య నారా భువనేశ్వరి ఈరోజు తాను దత్తత తీసుకున్న కృష్ణా జిల్లా కొమరువోలు గ్రామంలో పర్యటిం చారు. గ్రామస్తులతో ముఖాముఖి కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... తనను మేడమ్ అని పిలవొద్దని, నేను మీ భువనమ్మను అని చెప్పారు. కొమర వోలుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. కొమరవోలును తాను ఎప్పు డూ మర్చిపోనని భువనేశ్వరి చెప్పారు. గ్రామస్తులందరూ ఒక కుటుంబం మాదిరి కలిసి ఉండాలని అన్నారు. అందరం కలిసి గ్రామానికి మంచి చేసుకుందామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో కనీసం రోడ్ల మరమ్మతు కూడా జరగలేదని అన్నారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ... దత్తత తీసుకున్న తర్వాత గ్రామాన్ని భువనమ్మ ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కొమరువోలు ప్రజలు భువనమ్మ సేవలను తరతరాలుగా గుర్తుంచుకుంటారని చెప్పారు. గ్రామస్తుల తరపున భువనమ్మకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు....



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 07: ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. మార్చి 7 న శు క్రవారం బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్ తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. సెల్ ఫోన్ లు, స్మార్ట్, డిజిటల్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.



# పక్కా గృహాల నిర్మాణాల టార్గెట్ పూర్తి చేయని వారిని ఉద్యోగం నుండి తొలగించుటకు చర్యలు: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 07: పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో మొదటి త్రైమాసికంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 454 మాత్రమే పూర్తి చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మండలాల వారి లక్ష్యాలలో 18 కంటే తక్కువ లక్ష్యాలను పూర్తిచేసిన ఇంజనీర్లకు చార్జి మెమోలు తయారు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. మిగిలినవన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయని వారిని ఉద్యోగం నుండి తొలగించుటకు చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. . వేమూరు నియోజకవర్గం లో లేఔట్ ల దగ్గర ఏర్పాటు చేసిన కరెంటు వైర్లను దొంగిలించిన విషయమై ఆయన ఆరా తీశారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. లబ్ధిదారులను చైతన్యపరచి, గృహాలు నిర్మించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు యుద్ధప్రాతిపదికలో అన్ని ఏర్పాట్లు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 07: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నర్సాయపాలెంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధిపై అనుబంధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించే అవకాశాలను అధికారులు కల్పించాలని కలెక్టర్ చెప్పారు. నర్సాయపాలెంలోని శ్రీ పమిడి అంకమ్మ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 350 మంది విద్యార్థులు విద్యానభ్యశిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు మరుగుదొడ్లు లేక విద్యార్థులు సామాజిక అవసరాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆ పాఠశాలలో రూ.3.5 లక్షలతో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 24 మరుగుదొడ్లు నిర్మించేలా స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కు దస్త్రం పంపాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పాఠశాలకు వంటగది, విద్యార్థుల కొరకు భోజనశాల ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా మైదానాన్ని చదును చేయడానికి స్వచ్ఛంద సంస్థలు, లేదా దాతల సహకారం తీసుకోవాలన్నారు. ఆ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మంచి విద్యాబోధన అందించాలని, అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చినప్పటికీ తక్షణమే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, పంచాయతీ రాజ్ ఇంచార్జ్ ఎస్ఈ గౌడిపేరి రతన్ బాబు, పాఠశాల ప్రధానాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షత లేకుండా చిన్నారులను నైతిక విలువలతో పెంచాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 07: చట్టసభలలో 50 శాతం మహిళలు వచ్చినప్పుడే మహిళా అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, గోనెసంచులతో పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, స్పీడ్ వాక్, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలలో మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా పోటీలను కలెక్టర్ సందర్శించారు. ఉత్సాహంగా పాల్గొన్న మహిళ ఉద్యోగినులను ఆయన అభినందించారు. అనంతరం మహిళ అధికారులైన ఆర్డిఓ పి.గ్లోరియా జిల్లా ఖజానా శాఖ అధికారి కామేశ్వరి, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి కే సుభాషిని, సిడిపిఓ లక్ష్మీపార్వతిలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేతుల మీదుగా ఏపీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. క్రీడా పోటీలలో పాల్గొన్న ఉద్యోగులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందించారు. మహిళలపై లింగ వివక్షత లేకుండా ప్రతి కుటుంబంలో చిన్నారులను నైతిక విలువలతో పెంచాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అప్పుడే సమాజంలో అత్యాచారాలు జరగకుండా నివారించగల మన్నారు.



మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సగభాగం ఉన్నప్పుడే అభివృద్ధి సాధించగల రన్నారు. లింగ వివక్షతను రూపుమాపాలన్నారు. ప్రతి ఇంటి నుండే లింగ వివక్షతను అరికట్టాలన్నారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా చిన్నారులలో చైతన్య తీసుకురావాలన్నారు. మహిళల హక్కులు సమానంగా అందరికీ రావాలంటే అందరూ కృషి చేయాలన్నారు. వారి రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో మహిళలు సగభాగమని వివరించారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడే పరిస్థితులు ఆర్థికంగా వచ్చినప్పుడే మహిళలకు స్వాతంత్రం ఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉన్నాయని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ చెప్పారు. మహిళలను చిన్నచూపు చూడరాదన్నారు. పిల్లలను పెంచే మంచి బాధ్యత కుటుంబంలో మహిళలపైనే ఉందన్నారు. కుటుంబ నిర్వహణలోనూ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంలోనూ మహిళలు తమ శక్తి యుక్తులను సమర్థంగా చాటారన్నారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విజేతలకు ప్రభుత్వం నిర్వహించే మహిళా దినోత్సవం వేడుకలలో బహుమతులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, డి ఎస్ డి ఓ కె పాల్ కుమార్, ఏపీ జేఏసీ చైర్మన్ సురేష్, మహిళ విభాగం చైర్ పర్సన్ రజిని, మహిళ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# జనరిక్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసి 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చు ....



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 07: జనరిక్ మెడికల్ షాపులపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపు నిచ్చారు. శు క్రవారం స్థానిక టీచర్స్ కాలనీ లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన మందుల షాపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసి 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చునని ఆయన అన్నారు. భారతదేశంలో ఫార్మా సూటికల్ కంపెనీలు, పరిశోధన కేంద్రాలు ప్రైవేట్ రంగాలన్నారు. అందువల్ల మందులు తయారీ మరియు పరిశోధన హక్కులు ఫార్మ సూటికల్ కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మా సూటికల్ ప్రైవేట్ కంపెనీలు పేటెంట్ హక్కులు ఉన్నంత కాలం వారు అధిక ధరలకు మందులను విక్రయిస్తు న్నారన్నారు. మందులు తయారీపై ఫార్మర్ సూటికల్ కంపెనీలకు కాలపరిమితి ముగిసిన తర్వాత జనరిక్ మందుల షాపులు వాటిని తక్కువ ధరకు ప్రజలకు విక్రయిస్తు న్నారన్నారు. జనరిక్ మందుల షాపుల్లో కూడా ప్రైవేట్ మందుల షాపుల్లో విక్రయించే మందుల లాగా ఉంటాయని వాటిల్లో ఎలాంటి తేడాలు ఉండవని ప్రజలందరి విషయాన్ని గమనించాలని ఆయన తెలియ జేశారు. జనరిక్ మందుల షాపుల్లో దీర్ఘకాలిక వ్యాధులతో షుగర్, బీపీ, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి రోగాలకు ఎక్కువ శాతం మందులు వినియో గించవలసి ఉంటుందని వాటి ధరలు కూడా ఎక్కువగా ఉంటాయని ప్రజలు జనరిక్ మెడికల్ షాపుల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసుకుని ఖర్చులను తగ్గించుకో వచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ



చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల ప్రజల సౌకర్యాలపై నిమగ్నమైన మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 07: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులను శుక్రవారం ఉదయం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. స్థానిక గడియార స్థంభం వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టిన తనిఖీ చేసి, వార్డులలో కార్మికులు నిర్వహిస్తున్న రోజువారి పారిశుద్ధ్య పనులను గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు. వార్డుల నందు ప్రతిరోజు అంతర్గత రోడ్డును శుభ్రపరచాలన్నారు, డ్రైనేజీలలో మట్టి పూడికలు, రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా డ్రైనేజీల నందు దోమల నివారణ మందులు పిచికారి చేయాలన్నారు. అనంతరం 27వ వార్డు దర్శి పెద్ద మస్తాన్ నగర్ నందు త్రాగునీటి సరఫరా నిమిత్తమై గృహాల వద్దకే వెళ్లి యజమానులను నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం పై ఏమైనా ఇబ్బందులు ఉన్నవో లేవో అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో సరఫరా అవుతున్న త్రాగునీరు విషయంలో అలసత్వం వహించవద్దని అన్నారు. ప్రతిరోజు పట్టణంలో సరఫరా అవుతున్న త్రాగునీరు పూర్తిస్థాయి సాంకేతకు పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే సురక్షితమని నిర్ధారణ అయిన తర్వాత సరఫరా జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం దర్శి పెద్ద మస్తాన్ నగర్ ప్రజలు పారిశుద్ధ్యం మరియు త్రాగునీరు గురించి కొన్ని విషయాలు కమీషనర్ కు విన్నవించుకున్నారు, సత్వరమే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని కమీషనర్ వారికి హామీ ఇచ్చారు. పట్టణంలో ప్రధాన సమస్య అయినటువంటి కోతుల బెడదను నివారించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని ఒక బృందాన్ని పిలిపించి వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. పట్టణంలో అధికంగా కోతులు సంచరించే ప్రదేశాల నందు బోనులు ద్వారా కోతులను పట్టి వాటి బెడద నుండి ప్రజలను కాపాడాలని పారిశుద్ధ్య విభాగ అధికారులకు సూచించారు. రాజీవ్ గాంధీ కాలనీ హిందూ స్మశాన వాటిక ను సందర్శించిన ఆయన వీధి కుక్కల శస్త్ర చికిత్సలయమునకు సంబంధించిన పనులను గురించి మునిసిపల్ ఇంజనీర్ వారితో కలిసి సమీక్షించారు. త్వరితగతిన పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ని పరిశీలించిన ఆయన, ఆహార రుచి నాణ్యతను గురించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన త్రాగునీటిని




ప్రజలకు అందించాలని క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ శ్రీ.కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కాకినాడ:రాయల్ జర్నలిజంమార్చి , 7 : ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్. క్యాంపస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ ని ప్రిన్సిపాల్ మరియు కార్యక్రమ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభోత్సవంగా ఉపకులపతి డా. బి.ఆర్. అంబేద్కర్ మరియు ఎం.ఎస్. నాయకర్ విగ్రహాలకు పుష్పమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. క్యాంపస్ అభివృద్ధి, మహిళల హాస్టల్, అంతర్గత రహదారుల విస్తరణ తదితర ప్రాజెక్టులపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అధ్యాపక వర్గానికి విద్యార్థుల హాజరు, తరగతుల క్రమశిక్షణ, విధుల్లో బాధ్యతాయుతమైన పాత్రను గమనించాలని ఉపకులపతి సూచించారు. అలాగే, పరిశోధనపై మరింత దృష్టి పెట్టాలని, ఏ విద్యా సంస్థ విజయానికి అయినా సమయ పరిపాలన కీలకమని వివరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది మన సంస్థ భవిష్యత్తుకు భద్రత కల్పించే ప్రధాన స్థంభాలని పేర్కొన్నారు. తనను విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమించి అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో డీసీఎంఎస్ తలాష్ ఫెస్ట్ కు సంబంధించిన పోస్టరును ఉపకులపతి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఉదయ్ కుమార్, సంయుక్త సంచాలకులు (పశు సంవర్ధక శాఖ) ఆర్. వెంకటేశ్వర్లు, ఎం దినకర్, ఓ ఎన్ జి సి జనరల్ మేనేజర్ సునీల్ , సహాయ ప్రిన్సిపాల్ డా. ఎం. పొచయ్య, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ శ్రీమతి రాధామాధవి,డా. ఆర్. వెంకటేశ్వర్లు, డా. కొల్లా కృష్ణమూర్తి,బోట్ క్లబ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. దాసరి శ్రీధర్ , వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. యేశ్వంత్ నాయుడు ,ఎన్. చైతన్య, డా. జి. ప్రమీల రాణి ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భారతీయ సాంప్రదాయ నృత్యాలు, దిమ్సా నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదనంగా, హస్తకళల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నేటి నుండి పీ-4 సర్వే బి పంటలకు అక్రమంగా నీరు వినియోగిస్తే చర్యలు

## పరిశ్రమలను ఇబ్బంది పెట్టడం తగదు

## కాకినాడ బీచ్ అభివృద్ధికి చర్యలు: జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 7 : ఈ నెల 8వ తేదీ నుండి 18 వరకు పీ-4 పేరుతో ప్రభుత్వం సర్వే చేపట్టనుందని దీనికి ఆయా కుటుంబాలు స్వచ్ఛందంగా తమ వివరాలను వెల్లడించాలని ఈ సర్వే వల్ల వారికి అందుతున్న పథకాలు ఆగవని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అభయమిచ్చారు. ఈ సర్వేలో ప్రభుత్వ సిబ్బంది అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారం అందించాలని కోరారు. అలాగే తాళ్లరేవు, జగ్గంపేట, పిఠాపురం మండలాల్లో ఉన్న కాలువల్లో ఉన్న నీటిని మోటారుల ద్వారా అక్రమంగా వినియోగిస్తున్నందువల్ల శివారు భూములకు నీరు అందడం లేదని అందువల్ల అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పీ-4 సర్వేను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సర్వేకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి వారి నుంచి సమాచారం సేకరించి ఇంకా ఆయా కుటుంబాలకు ఏ అవసరమో ఉన్న వాటిని తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సహకరించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. అలాగే ల్యాండ్ కన్వెన్షన్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు 21 రోజులపాటు సమయం కోసం వేచి చూడాలని అలా కాకుండా వారు ఆయా అధికారులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని అందువల్ల అవినీతి జరిగే ఆస్కారం ఉందని చెప్పారు. దీనికి సంబంధించి అవినీతికి పాల్పడిన ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు. కాకినాడలో ఉన్న పరిశ్రమల యజమానులను లారీ అసోసియేషన్ మధ్య నెలకొన్న వివాదం గురించి ఆయన స్పందించారు. కంపెనీలు వారికి ఇష్టానుసారంగా స్వేచ్ఛగా రవాణాను ఆయా లారీల ద్వారా చేసుకోవచ్చన్నారు. అధిక ధరలకు లారీలను వినియోగించినా కంపెనీలను ఇబ్బంది పెట్టినా వారిపై చర్యలు తప్పమన్నారు. కాకినాడ నుంచి మరే ఏ ప్రాంతానికి అయినా మరో ప్రాంతం నుండి కాకినాడకు వచ్చిన లారీలను రవాణా విషయంలో అడ్డుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాకినాడ బీచ్ను 3.5కోట్లతో మరింత అభివృద్ధి చేస్తున్నా మని ఎటువంటి చెత్త ఆ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. చెత్త వేయడం కోసం ప్రత్యేకమైన చెత్త బుట్టలు ఏర్పాటు చేశామని అలా కాకుండా అక్కడ చెత్త వేస్తే 500 రూపాయలు జరిమానా విధిస్తామని చెప్పారు. జిల్లాలో ఎటువంటి అక్రమాలు జరిగినా తన వాట్సాప్ నెంబర్ 79933 32244కి లోకేషన్ ద్వారా తెలియజేయాలని కలెక్టర్ షాన్ మోహన్ ప్రజలను కోరారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## కృషితో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం: సుస్మితా రామనాథన్, ఐపిఎస్



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 7 : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ రాజకీయ , రక్షణ ,శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక రంగాల తో పాటు అన్ని రంగాలలో స్త్రీలు తమదైన ప్రత్యేకత చాటుతూ రాణిస్తున్నారని అన్నారు. విద్యారంగంలో అధ్యాపకులుగా ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రైనీ ఏఎస్పీ సుస్మితా రామనాథన్, ఐపీఎస్ మాట్లాడుతూ మనదేశంలో స్త్రీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పుడే సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. అందుకు కావలసిన కృషి అవసరమని తెలిపారు.గౌరవ అతిథిగా విచ్చేసిన ఐడిఏ కాకినాడ సెక్రెటరీ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ సుస్మితా రామనాథన్ ఐపిఎస్ ప్రతి ఒక్కరికి మార్గదర్శి కావాలని, లక్ష్యం కోసం కలగనాలని, ప్రయత్నంచేసి సాధించాలని అన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ స్త్రీలు గౌరవించబడే చోట ఆనందం ఉంటుందని, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న సహన మూర్తి స్త్రీ అని మహిళలను కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు ముఖ్యఅతిథి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించి, మహిళా అధ్యాపకులకు, అధ్యాపకేతర బృందానికి, విద్యార్థులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ మహిళా విభాగ కన్వీనర్ డాక్టర్ దీప,డాక్టర్ హరిణి, డాక్టర్ జాహ్నవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి మూర్తి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనవాసంలో జింక



రాయల్ జర్నలిజం కుప్పం మార్చి 7 : చిత్తూరు జిల్లా కుప్పం మండల పరిధిలోని అటవీ ప్రాంతం నుంచి జింక జనవాసంలోకి వచ్చింది. అటవీ ప్రాంతంలో జింకకు ఆహారం లేక ఊర్లోకి వచ్చి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గల 22 వ వార్డులో జింక అటవీ ప్రాంతం నుంచి అదుపుతప్పి వచ్చిందని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అటవీ శాఖ అధికారులు అక్కడ చేరుకుని జింకను ఆటో లో తీసుకెళ్లి దట్టమైన అడవుల్లో వదిలిపెట్టారు.

## ఎం పి పి ప్రాథమిక పాఠశాల నందు..

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం)మార్చి , 7 మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ వన్ నడకుదురు పాఠశాల కరప మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శానిటరీ వర్కర్లు ఎండిఎం ఏజెన్సీ వర్కర్లతో ఘనంగా నిర్వహించారు మహిళా దినోత్సవం రోజున మాతృమూర్తి వంటి మహిళ అయినా మూడే రాజమ్మను సానిటరీ వర్కర్ ను పాఠశాల హెచ్ఎం వాకాడ వెంకటరమణ చిన్న మాస్టారు ఘనంగా సత్కరించారు. ఎం డి ఎం ఏజెన్సీ వర్కర్లైన రాఘవమ్మ జానకమ్మ లకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల పట్ల పాఠశాల పట్ల అంకితభావంతో పనిచేయాలని హెచ్ఎం వారికి తెలియజేశారు. అనంతరం నడకుదురు వృద్ధాశ్రమంలో గల వృద్ధ మహిళా మూర్తులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యంగ్ మైండ్స్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ అయిన వాకాడ వెంకటరమణ( చిన్న మాస్టారు) తమ సంస్థ విద్యార్థుల కొరకు యువత కొరకు,బాలికల కొరకు మహిళల కొరకు వారి సంరక్షణ మరియు వారికి మార్గ నిర్దేశం చేయుట కొరకై ఏర్పడిందని తెలియజేశారు తమ సంస్థ స్థాపించి సుమారు 200 రోజులు అయింది అని ఆరుగురు సభ్యులతో ఏర్పడిన తమ సంస్థ ఈ రోజున 2000 మంది సభ్యులతో నడుస్తుందని సేవాభావంతో విద్యార్థులకు యువతకు, మహిళలకి, నవ సమాజానికి సేవ చేయడమే తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని 24/7 ఎమర్జెన్సీ సర్వీసు అవసరమైన వారికి బ్లడ్ అందివ్వ గలవారమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డివివి బాపిరాజు, అధ్యక్షులు నరాల కృష్ణ కుమార్, మహిళా కార్యదర్శి లీలా రమాదేవి, ఇందిరా, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# జన ఔషధీలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 7 పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే జన ఔషధ (జనరిక్) మందుల దుకాణాలలో విక్రయించే మందులు ఎంతగానో ఉప పడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జన ఔషధ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జనరిక్ ప్రయోజనాలను హాజరైన రోగులకు, నర్సింగ్ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జన ఔషధ మందుల దుకాణాలలో ఉన్న మందులు తక్కువ ఖర్చుతోనే లభిస్తాయన్నారు. కేంద్రం ఆరోగ్య రంగంలో ఖర్చు తగ్గించడం కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిందని దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ దుకాణం ఏర్పాటుకు కేంద్రం ఐదు లక్షలు ఇస్తుందని ఎస్సీ, ఎస్టీలకు అయితే మరో రెండు లక్షల అదనంగా ఇస్తుందని ఎంపీ చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న జనరిక్ మందుల దుకాణం మరింత విస్తరించాలని ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణం ఏర్పాటు నిమిత్తం తన ఎంపీ ల్యాండ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఆసుపత్రిలోని, ప్రైవేట్ వైద్యులు జనరిక్ మందులను రోగులకు రాయాలని సూచించారు. అప్పుడే జనరిక్ మందులు వినియోగం పెరుగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ మందుల మాదిరిగానే జనరిక్ మందులు ఒకే రసాయన పదార్థాలు, మోతాదు, రూపం, ఫలితాలు ఒకేలా పనిచేస్తాయని పద్మశ్రీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారిలు జనరిక్ ఔషధ మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎంపీఆర్ విఠల్, శ్రీనివాసన్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్ సంధ్యారాణి, సిఎస్ఆర్ఎంఓ ఎన్ రాజకుమారి, ఏఆర్ఎమ్ఓ యండమూరి లావణ్య, జనరిక్ దుకాణ నిర్వాహకుడు నాగిరెడ్డి సూరిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనరిక్ మందుల వినియోగాన్ని సూచించే బ్రోచర్లను ఆవిష్కరించారు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. వేసవి సెలవులు ఎప్పటి నుంచో తెలుసా..?



అమరావతి :విద్యార్థులు వేసవి సెలవుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలలో ఒంటిపూట బడులు ప్రారంభం కానుండగా, వచ్చే నెల నుంచి వేసవి సెలవులు ఉండనున్నాయి. వెలువడుతున్న వివిధ నివేదికల ప్రకారం.. సుమారు 45 రోజులకు పైగా పాఠశాలలు మూసి ఉంటాయి. అయితే ఏపీలో ఏప్రిల్ 24 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యా క్యాలెండర్ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు 45 రోజులకుపైగా మూసి ఉండనున్నాయి. అయితే ప్రభుత్వం అధికారికంగా ఇంకా వెల్లడించలేదు.ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నందున విద్యార్థుల భద్రత కోసం అధికారులు ఈ షెడ్యూల్‌ను నిర్ణయిస్తారు. ఈ వేసవి చాలా తీవ్రంగా ఉంటుందని వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి. అనేక జిల్లాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉంది. తీవ్రమైన పరిస్థితులు కొనసాగితే ప్రభుత్వం సెలవులను పొడిగించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. పునఃప్రారంభ తేదీలో ఏవైనా మార్పులకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్‌లతో తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు గమనించాల్సి ఉంటుందని సూచించారు. ఇంతలో విద్యాపరమైన అంతరాయాలను నివారించడానికి వేసవి సెలవులకు ముందే సిలబస్‌ను పూర్తి చేయాలని విద్యా అధికారులు పాఠశాలలను ఆదేశించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు, తల్లిదండ్రులు షెడ్యూల్‌లో ఏవైనా తదుపరి సూచనలు లేదా మార్పుల కోసం వారి సంబంధిత పాఠశాలలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఆస్తికోసం సొంత అన్న..అన్న కొడుకు మర్డర్‌కు తమ్ముడు స్కెచ్..




అమరావతి : సొంత అన్న.. అన్న కుమారుడిని హత్య చేసేందుకు తమ్ముడు చేసిన కుట్రను పోలీసులు భగ్నం చేశారు.. ఆస్తికోసం సొంత అన్నను. అన్న కొడుకుని హత్య చేసేందుకు ఓ తమ్ముడు 23 లక్షల సుపారితో స్కెచ్ వేశాడు.. హత్య చేసేందుకు వెళుతున్న సుపారి ముఠాను పట్టుకున్న పోలీసులకు అసలు విషయం తెలిసింది. అనంతపురం జిల్లా రాయదుర్గం పోలీసులు. జంట హత్యల కుట్రను భగ్నం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే..కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ జిల్లా మొలకాల్మూరు తాలూకా కెరెకొండాపుర గ్రామానికి చెందిన మధుసూదన్ గౌడ్ దామోదర్ గౌడ్ అన్నదమ్ములు. ఆస్తులు విషయంలో అన్నదమ్ముల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఆస్తులు గొడవల్లో అన్న అన్న కొడుకు భార్గవ్ దామోదర్ గౌడ్ ను కొట్టారు. దీంతో ఆస్తికోసం అవమానభారం తట్టుకోలేక. అన్న మధుసూదన్ గౌడ్ అన్న కొడుకు భార్గవ్ ను కడతేర్చితే 12 కోట్ల రూపాయలు ఆస్తి తనకే దక్కుతుందని తమ్ముడు దామోదర్ గౌడ్ జంట హత్యలకు కుట్ర చేశాడు. దీంతో అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఆది కేశవులు హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మారుతి రెడ్డిని తమ్ముడు దామోదర్ గౌడ్ సంప్రదించాడు. అన్న. అన్న కొడుకును హత్య చేసేందుకు సుఫారి కుదుర్చుకున్నాడు. హత్య చేసేందుకు 23 లక్షలకు మారుతి రెడ్డితో ఒప్పందం చేసుకున్నాడు. మూడు లక్షలు అడ్వాన్స్ గా ఇచ్చి. అదేవిధంగా మూడు వేటకోడవళ్ళు ఓ కారు సమకూర్చాడు. ఇక అన్న మధుసూదన్ గౌడ్‌%% అన్న కొడుకు భార్గవ్ను హత్య చేసేందుకు కారులో బయలుదేరిన సుపారి కిల్లర్ మారుతి రెడ్డి, తమ్ముడు దామోదర్ గౌడ్ ను రాయదుర్గం పోలీసులు పల్లెపల్లి వద్ద వాహనాల తనిఖీలు భాగంగా విచారించగా హత్య కుట్ర వెలుగులోకి వచ్చింది.నిందితులు కార్లు వేటకుడవళు ళ తీసుకుని వెళుతుండగా పోలీసులు గుర్తించి తమదైన శైలిలో విచారించగా సొంత తమ్ముడే.. అన్న, అన్న కొడుకును ఆస్తికోసం సుపారి మర్డర్కు ప్లాన్ చేశాడని పోలీసులు గుర్తించారు. సుఫారి కిల్లర్ మారుతీ రెడ్డి తమ్ముడు దామోదర్ గౌడ్ ను అరెస్ట్ చేసిన పోలీసులువారి వద్ద నుంచి 3 లక్షల రూపాయల నగదు మూడు వేట కొడవళ్ళు, కారు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలా ఆస్తికోసం అన్నని హత్య చేయాలనుకున్న తమ్ముడి కుట్రను రాయదుర్గం పోలీసులు భగ్నం చేశారు.

# 100మంది వరకు బ్యాంక్ అకౌంట్‌ల నుంచి డబ్బులు మాయం.. కారణం ఏంటని ఆరా తీస్తే




ముదినేపల్లి: ముదినేపల్లి స్టేట్ బ్యాంక్ ఖాతదారులు డబ్బులు మాయం కావడంతో బ్రాంచ్‌కు క్యూ కట్టారు. డబ్బులు అకౌంట్ నుంచి కట్ అయ్యాయని కారణం ఏంటో చెప్పాలని సిబ్బందిని ప్రశ్నించారు. కస్టమర్లు బ్యాంక్‌లో క్యూ కట్టి అర్జీలను సమర్పించారు. రూ.వెయ్యి నుంచి రూ.96 వేల వరకు కట్ చేశారని.. దాదాపు 80 నుంచి 100మంది వరకు బాధితులు ఉన్నట్లు చెబుతున్నారు. బ్యాంక్ అధికారులు ఈ అంశంపై ఆరా తీశారు.పశ్చిమగోదావరి జిల్లా ముదినేపల్లిలోని బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడం కలకలం రేపింది. ఆ బ్యాంక్‌లో అకౌంట్‌లు ఉన్నవారంతా క్యూకట్టారు. తమ బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు తగ్గాయని.. ఏమైందో తెలియడం లేదంటున్నారు. అకౌంట్‌ల నుంచి ఈఎంఐలు కట్ చేసుకునే సమయంలో ఇలా డబ్బులు మాయం కావడం కాస్త గందరగోళంగా ఉందన్నారు. ఇలా 80 నుంచి 100మంది వరకు బ్యాంకు వెళ్లి క్యూ కట్టారు.. డబ్బులు మాయం కావడంపై అర్జీలు సమర్పించారు. వీరిలో ఒకరికి ఏకంగా రూ.96వేలు అకౌంట్ నుంచి మాయం అయ్యాయి. అలాగే ఒకరికి రూ.36వేలు కట్ అయ్యాయి.. మిగిలిన వారికి రూ.వెయ్యి నుంచి రూ.30 వేల వరకు తగ్గాయి.కొంత మందిది విచిత్రమైన పరిస్థితి.. అకౌంట్లలో డబ్బులు ఉన్నా సరే ఏటీఎంల నుంచి విత్ డ్రా చేసేందుకు.. యూపీఐ ద్వారా డబ్బులు బదిలీ చేసేందుకు వీలు కావడం లేదంటున్నారు. కొందరికి అకౌంట్‌ల నుంచి డబ్బులు మాయం అయ్యాయి. కొంతమంది వారి అకౌంట్ స్టేట్‌మెంట్ తీసుకుంటే.. సీఎంపీ ఛార్జీల కింద డబ్బులు కట్ చేసినట్లు ఉంది. తాము రోజువారీ పనులు చేసుకుని రూపాయి, రూపాయి సంపాదించుకునేవాళ్లమని.. బ్యాంక్‌లో డబ్బులు దాచుకుంటే ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ బ్రాంచ్ నుంచి డబ్బులు ఏమీ కట్ చేయలేదంటున్నారు బ్యాంక్ అధికారులు. 'ఇతర బ్యాంకులు, ప్రైవేటు సంస్థల్లో రుణాలు తీసుకున్నప్పుడు ఈ-నాచ్‌లు ఇచ్చినప్పుడు ఇలా నగదు కట్ అవుతుంది. మరికొంత మంది అకౌంట్‌లు హోల్డ్‌లో పడ్డాయి. 30 మంది వరకు ఇలా నగదు కట్ అయిందని నా దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తున్నాం' అంటున్నారు. ఈ అంశంపై బ్యాంక్ ఉన్నతాధికారులకు సమాచారం అందించామని.. కారణాలు తెలియజేస్తామంటున్నారు.

# హిస్టరీలో ఫస్ట్ టైమ్.. ప్రధాని మోదీ పాల్గొనే ఈవెంట్‌లో కేవలం మహిళా పోలీసులతోనే భద్రత ఏర్పాటు! ఎందుకంటే..?

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏ కార్యక్రమంలో పాల్గొన్నా భారీ ఎత్తున భద్రతా ఏర్పాటు చేస్తారు. ప్రధానిగా ఆయనకు ఉండే హై సెక్యూరిటీ కాకుండా మూడు నాలుగు అంచెల్లో భద్రతా వలయాలు ఏర్పాటు చేస్తారు. మోదీని చూసేందుకు, ఆయన సభకు హాజరయ్యేందుకు చాలా మంది జనం, ఆయన అభిమానులు, బీజేపీ కార్యకర్తలు వస్తారు కాబట్టి వారిని అదుపు చేయడానికి పోలీస్ సిబ్బందిని బందోబస్తుగా పెడతారు. అయితే అందులో ఎక్కువ పురుష భద్రతా సిబ్బంది ఉంటారు. కానీ, ఫర్ ది ఫస్ట్ టైమ్ ఓ భారీ కార్యక్రమంలో కేవలం మహిళా భద్రతా సిబ్బంది తోనే సెక్యూరిటీని కల్పిస్తున్నారు. అలా చేయడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం..మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవ్‌సరి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సిబ్బందితో కూడిన భద్రతా బృందాన్ని మోహరిస్తామని ఈ రాష్ట్ర మంత్రి తెలిపారు. "అంతర్జాతీయ మహిళా



దినోత్సవం నాడు గుజరాత్ పోలీసులు ఒక ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా, నవ్‌సరిలోని వాన్సీ బోర్సీ గ్రామంలోని హెలిప్యాడ్ వద్దకు ప్రధాని రాక నుంచి కార్యక్రమ వేదిక వరకు మొత్తం భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారు" అని హోం శాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘవి గురువారం తెలిపారు. మహిళా పోలీసు సిబ్బందిలో ఐపీఎస్ అధికారులు, కానిస్టేబుళ్లు ఉంటారని పేర్కొన్నారు.ప్రధాని మోదీ శుక్ర, శనివారాల్లో గుజరాత్, కేంద్ర పాలిత ప్రాంతం దాద్రా, నాగర్ హవేలీలలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మార్చి 8న వంసి బోర్సి గ్రామంలో జరిగే 'లఖ్‌పతి దీదీ సమ్మేళన్'లో పాల్గొని ప్రసంగిస్తారు. "2,100 మందికి పైగా కానిస్టేబుళ్లు, 187 మంది సబ్-ఇన్స్పెక్టర్లు, 61 మంది పోలీస్ ఇన్స్పెక్టర్లు, 16 మంది డిప్యూటీ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ర్యాంక్ అధికారితో సహా అంతా మహిళా పోలీసు సిబ్బంది ఆ రోజు భద్రతను నిర్వహిస్తారు" అని మంత్రి పేర్కొన్నారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోం కార్యదర్శి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని మంత్రి తెలిపారు. ఈ చొరవ మహిళా దినోత్సవం నాడు ప్రపంచానికి మంచి సందేశాన్ని ఇస్తుందని, గుజరాత్‌ను సురక్షితమైన, భద్రమైన రాష్ట్రంగా మార్చడంలో మహిళలు ఎలా ముఖ్య పాత్ర పోషిస్తున్నారో కూడా ఈ కార్యక్రమం తెలియజేస్తుందని పేర్కొన్నారు.

# మద్రాస్ ఐఐటీ వారి కొత్త ఆవిష్కరణ.. ఎలాంటి మిస్సైల్స్ అయినా సరే.. దీని ముందు జుజుబీ..!

న్యూఢిల్లీ : మద్రాస్ ఐఐటి సరికొత్త ఆవిష్కరణలతో ప్రపంచ దేశాలకు సైతం సాధ్యం కాని కొత్త తరహా సాధనాలను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాల్లో తనదైన ముద్ర వేస్తోంది. హైపర్ లూప్ టెక్నాలజీలో భారత్ సాధించిన ఘనత ఏంటో ఇటీవల చూశా.. టెక్నాలజీ రంగంలో అందరికన్నా ముందుండే హెలెన్ మాస్క్ దృష్టి పెట్టిన హైపర్ లూప్ ట్యూబ్ ద్వారా ట్రైన్స్ నడపడం ద్వారా అత్యంత వేగంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చవచ్చు. మద్రాస్ ఐఐటీ ఈ తరహా ప్రయోగాల్లో ఇటీవల ప్రాథమికంగా సక్సెస్ చేసి చూపింది.తాజాగా దేశ రక్షణ రంగానికి సంబంధించి కీలకమైన ప్రయోగాన్ని చేపట్టింది. ప్రపంచ దేశాలకు సైతం సాధ్యం కానీ ఇలాంటి కొత్త తరహా ఆవిష్కరణలతో శత్రు దేశాలకు వణుకు పుట్టేలా చేస్తోంది. యుద్ధ సమయాల్లో శత్రు దేశాలపై ట్యాంకర్లతో చేసే దాడుల కంటే ఈ మిస్సెల్స్ ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంటాయి. బాలిస్టిక్ క్షిపణులు తరచుగా మౌలిక సదుపాయాలకు భారీ నష్టాన్ని కలిగిస్తాయి. బాలిస్టిక్ నిరోధకతను మెరుగుపరచడానికి కొత్త పరిష్కారాలను అభివృద్ధి చేసింది మద్రాస్ ఐఐటీ. భారీ నిర్మాణాలు సైతం నేలకూలుతాయి.అందులోనూ భద్రత రంగానికి సంబంధించిన సంస్థలు, దేశ రాజ్యాంగ పదవుల్లో కీలకంగా ఉన్న భవనాలకు రక్షణ కల్పించడం అనేది అత్యంత క్లిష్టతరంగా మారుతుంది. అలాంటి వాటిని తట్టుకుని దీటుగా నిలబడేలా సరికొత్త టెక్నాలజీని మద్రాస్ ఐఐటి రూపొందిస్తోంది. అత్యంత శక్తివంతమైన గోడల నిర్మాణాలు, ఇంకా చెప్పాలంటే శత్రుదుర్భేద్యమైన గోడలు అని కూడా చెప్పొచ్చు. పూర్వం రాజుల పరిపాలనలో రాజ్యాన్ని పాలించే కోట చుట్టూ శత్రువులు చొరపడకుండా ఉండేందుకు అత్యంత ఎత్తైన ప్రాకారాలను నిర్మించేవారు. వాటిని దాటుకుని రావడం అప్పట్లో సాధ్యమయ్యేది కాదు. ఇప్పుడు మిస్సైల్ లాంటి పెద్ద పరికరాలు అందుబాటులోకి వచ్చాక,అలాంటి ఎత్తైన ప్రాకారాలు వాటిని ఆపగలిగే పరిస్థితి లేదు.ఇందు కోసమే మద్రాస్ ఐఐటి సరికొత్త సాంకేతికతతో ఈ ఫ్రేమ్‌వర్క్ డిజైనర్లు రీన్‌ఫోర్డ్ కాంక్రీట్ ప్యానెల్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. మిస్సైల్స్ ప్రయోగించిన ఏమాత్రం నష్టం వాటిల్లకుండా ఉండేలా గోడల నిర్మాణానికి సంబంధించిన టెక్నాలజీని రూపొందించింది. మద్రాస్ ఐఐటీలో పరిశోధక విభాగంలో ఉన్న శాస్త్రవేత్తల్లో ఒకరైన అలగప్పన్ ఈ తరహా గోడలను రూపొందించే పనిలో




ఉన్నారు. కంప్యుటేషనల్ సిమ్యులేషన్స్ ఉపయోగించి, పరిశోధకులు %=జ% పై క్షిపణుల ప్రభావాన్ని అధ్యయనం చేశారు. ఇది సైనిక బంకర్లు, అణు విద్యుత్ భవనాలు, వంతెనల నుండి రన్‌వేల వరకు కీలకమైన నిర్మాణాలను నిర్మించడానికి ఉపయోగించే ప్రధాన పదార్థం. నేటి అనూహ్య ప్రపంచంలో విస్తృతంగా ఉపయోగించే కాంక్రీట్ నిర్మాణాలకు బాలిస్టిక్ డిజైన్ ముఖ్యమైనదని అంటున్నారు."ఈ నిర్మాణాల వ్యూహాత్మక ప్రాముఖ్యత దృష్ట్యా, శిథిలాల ప్రభావం నుండి రక్షించడం చాలా అవసరం. దీని ఫలితంగా స్థానికంగా నష్టం జరగవచ్చు. మొత్తం నిర్మాణం కూలిపోవచ్చు. అందుకే ప్రయోగాత్మక ప్రవేశపెడుతున్నట్లు" ఐఐటి మద్రాస్‌లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అలగప్పన్ పొన్నల్లు అన్నారు.ఎంత లోతు గొయ్యి ఏర్పడుతుందో పరిశీలించి తద్వారా వాటిని తట్టుకునేలా అందుకు తగ్గ సామర్థ్యం, వాటికి తగ్గ మెటీరియల్ తో పెద్దపెద్ద షీట్లను తయారుచేసి వాటిని కాంపౌండ్ వాల్ లాగా లేదా భవనాలకు సేఫ్టీ షీట్స్ లాగా ఉండేలా రూపొందించే ప్రక్రియ కోసం పరిశోధనలు చేస్తున్నట్టు మద్రాస్ ఐఐటి పరిశోధన విభాగం తెలిపింది. ఇలా తయారుచేసిన టెక్నాలజి తో తయారుచేసిన ఇలాంటి గోడలు లేదా ఇలాంటి షీట్స్‌ను మన దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికుల బంకర్ల పైకప్పు విభాగానికి అమర్చేలా ఏర్పాట్లు చేపట్టనున్నారు.

# వివేకా కేసులో ఐదేళ్లలో 5గురు సాక్షుల మృతి-పోలీసుల షాక్-దర్యాప్తుకు సిట్..!



అమరావతి :ఆరేళ్ల క్రితం జరిగిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య ఏపీలో పెను సంచలనం రేపగా.. ఇప్పుడు ఆయన కేసులో సాక్షులుగా ఉన్న ఐదుగురు గత ఐదేళ్లలో అనుమానాస్పదంగా చనిపోవడం మరో సంచలనం రేపుతోంది. ఇలా సాక్షులు వరుసగా చనిపోతుండటంపై పోలీసులే షాకవుతున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి కేసులోని సాక్షుల మరణాలు విస్తుగొలుపుతున్నాయని వైఎస్సార్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ మరణాలపై దర్యాప్తుకు సెట్ ఏర్పాటు చేశారు.తాజాగా వివేకా హత్య కేసులో ఆయన ఇంటికి గతంలో వాచ్ మెన్ గా ఉన్న రంగన్న చనిపోయాడు. అయితే ముందు ఇది సాధారణ మరణంగానే భావించినా..ఆయన భార్య అనుమానాలు వ్యక్తం చేయడంతో కేసు మార్చి అనుమానాస్పద మృతిగా నమోదు చేశారు. అంతకు ముందు ఇదే కేసులో సాక్షులుగా ఉన్న శ్రీనివాసులు రెడ్డి, గంగాధర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, నారాయణ వేర్వేరు కారణాలతో చనిపోయారు. దీంతో పోలీసులకు అనుమానాలు మొదలయ్యాయి.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులోని ప్రధాన సాక్షుల మరణాలపై స్పందించిన వైఎస్సార్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్..వీరి మరణం వెనుక నిందితుల ప్రమేయం ఉందా? అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో ఐదుగురు కీలక సాక్షులు మృతి చెందారని, సాక్షులు ఏయే కారణాలతో, ఏ పరిస్థితుల్లో చనిపోయారో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వారికి ఏమైనా ఆనారోగ్య సమస్యలు ఉన్నాయా? లేక ఈ మరణాలకు ఏమైనా సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోందన్నారు. సమగ్ర విచారణ కోసం డీఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు.సాక్షులు చనిపోయినప్పుడల్లా సీబీఐ వల్లే వారు చనిపోయారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. అలాంటి ప్రచారాన్ని ఎందుకు, ఎవరు చేస్తున్నారనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. వాచ్‌మన్ రంగన్న బుధవారం సాయంత్రం మృతి చెందాడని, రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ అతని భార్య ఫిర్యాదు చేశారని ఎస్పీ వెల్లడించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. మృతి చెందిన సాక్షులకు సంబంధించిన కేసులన్నింటిని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పేర్ని నాని పై కేసులో కీలక పరిణామం- హైకోర్టు నిర్ణయంతో..!



అమరావతి : ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పైన వరుస కేసులు.. అరెస్ట్ లు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు వైసీపీ నేతలు అరెస్ట్ అయ్యారు. లిస్టులో ఇంకా పలువురు ముఖ్యులు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో బియ్యం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని పైన కేసు నమోదైంది. దీంతో, పేర్ని నాని హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో తాజాగా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.రేషన్ బియ్యం మాయం కావటం పైన మాజీ మంత్రి పేర్ని నాని తో సహా ఆయన కుటుంబ సభ్యుల పైన పోలీసులు కేసు నమోదు చేసారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి తర లించారనే అభియోగాలు నమోదయ్యాయి. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి మంత్రి నాదెం డ్ల మనోహర్ అసెంబ్లీలో సైతం కీలక అంశాలను వెల్లడించారు. ఇప్పటికే రూ 1.70 కోట్లు చెల్లిం చారు. మరో కోటి 67 లక్షలు చెల్లించాలని అధికారులు మళ్లీ నోటీసులు పంపించారు. కేసు విచార ణలో ఉందని చెప్పుకొచ్చారు. ఈ కేసులో పేర్ని నాని ఏ6గా ఉన్నారు. ఈ కేసులో ఏ1గా పేర్ని నాని భార్య పేర్ని జయసుధ, ఏ2గా మానస్ తేజ్, ఏ3గా కోటిరెడ్డి, ఏ4గా మంగారావు, ఏ5గా బాలాంజ నేయులు ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మచిలీపట్నం పీఎస్ లో పేర్ని జయసుధ విచారణకు హాజర య్యారు. ఆమెకు కోర్టు ఇప్పటికే ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. గత ప్రభుత్వ హాయంలో అక్రమాలు చేసిన వారిని వదిలేది లేదని ప్రభుత్వంలోని ముఖ్యులు పదే పదే చెబుతున్నారు. ఈ క్రమంలోనే పేర్ని నాని సైతం అరెస్ట్ అవుతారంటూ ప్రచారం సాగింది. కాగా.. తాను మచిలీపట్నం లోనే ఉన్నానని.. తన పైన ఎలాంటి చర్యలు అయినా తీసుకోవచ్చని పేర్ని నాని వ్యాఖ్యానించారు. తాజాగా హైకోర్టులో పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ పైన విచారణ జరిగింది. ఈ రోజు హైకోర్టు పేర్ని నానికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ నిర్ణయం వెలువరించింది. కోర్టు నిర్ణయం పేర్ని నానికి బిగ్ రిలీఫ్ గా మారనుంది.

# అమ్మ తప్పు లేదు, షర్మిల అత్యాశతోనే – జగన్ సంచలనం..!



అమరావతి : మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక అంశాలను వెల్లడించారు. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదం పైన అనేక విషయాలను బయట పెట్టారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే, గిఫ్ట్‌డీడ్‌లను అడ్డుపెట్టుకుని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. షర్మిల పై ఒక సమయంలో ఉన్న ప్రేమ .. ఆప్యాయత ఇప్పుడు లేవని జగన్ చెప్పుకొచ్చారు.

షర్మిల తీరే కారణం : సరస్వతి పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో జగన్ ఎన్సీఎల్టీలో పిటీషన్ దాఖలు చేసారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. తల్లి విజయమ్మను ముందు పెట్టుకుని తన పంతం నెగ్గించుకోవడానికి చెల్లి షర్మిల అక్రమ చర్యలకు పాల్పడుతున్నా రని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలమని జగన్ పేర్కొన్నారు. తన తల్లి పైనా గౌరవం ఉందన్న జగన్, కానీ ఆమె వెనక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.

అమ్మతో ప్రయత్నించా : షర్మిల తన వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో తల్లి, ఇతరులను అడ్డుపెట్టుకుని వాటాలు బదలా యించడం వల్ల తమకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున చెల్లితో పరిస్థితులు చేయి దాటిపోకుండా తనతో పాటుగా, భారతీ అమ్మ ద్వారా ప్రయ త్నాలు చేసామని.. కానీ, అవి ఫలించలేదని చెప్పుకొచ్చారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామి కాలేదని వివరించారు. కంపెనీలపై నమోదైన కేసులనూ ఆమె ఎదుర్కోలేదన్న జగన్, అయినా తల్లిని బలిపశువును చేసి, మా వాటాలు లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్-59 కింద రిజిస్టర్‌లో పేర్లను మార్చినపుడు, సరైన కారణముంటే జోక్యం చేసుకునే పరిధి ట్రైబ్యునల్‌కు ఉంటుందని పిటీషన్ లో స్పష్టం చేసారు.

తప్పుడు పత్రాలతో : పథకం ప్రకారమే షర్మిల ఈ పిటిషన్ నుంచి తప్పించాలని కోరుతున్నారని జగన్ అన్నారు. చెల్లి ఒత్తిడితోనే గిఫ్ట్‌డీడ్‌లను అడ్డుపెట్టుకుని వాటాల అక్రమ బదలాయింపును తల్లి సమర్థించుకుంటు న్నారని జగన్ పేర్కొన్నారు. గిఫ్ట్‌డీడ్ ప్రక్రియ పూర్తికాలేదని, వాటాల సర్టిఫికెట్లను తామింకా తర తల్లి విజయమ్మ కు అందజేయలేదని చెప్పారు. వాటాలు బదలాయించనేలేదని స్పష్టం చేసారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొ న్నారు. గతంలో షర్మిలపై ఉన్న ప్రేమ, ఆప్యా యతలు తాను చేసిన మోసం, అక్రమ చర్యల వల్ల ఇప్పుడు లేవని చెప్పారు. పాత తేదీలతో సృష్టించిన పత్రాలతో, తప్పుడు అఫిడవిట్లతో తన ఆస్తిని లాక్కునేందుకు షర్మిల ప్రయత్ని స్తున్నారని జగన్ ఆరోపించారు.

# హైటెక్ సిటీ నుంచి అమెరికా పౌరులకు వల.. కాల్ సెంటర్ తో విదేశీయుల బ్యాంక్ ఖాతా హ్యాక్



హైదరాబాద్: హైటెక్ సిటీ కేంద్రంగా గుర్తు చప్పుడు కాకుండా కేవలం రాత్రి వేళల్లోనే పనిచేస్తున్న కాల్ సెంటర్ పై సైబర్ సెక్యూరిటీ పోలీసులు దాడులు చేశారు. అత్యాధునిక లాప్టాప్ లు, ఖరీదైన మొబైల్ ఫోన్లో ఆకర్షణమైన ఐడి కార్డులు ఉపయోగించి అమెరికాలో ఉన్న పే పాల్ కస్టమర్లను టార్గెట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. హైటెక్ సిటీ వేదికగా ఒక చిన్న రూమ్ను రెంటుకు తీసుకొని కాల్ సెంటర్ ను స్థాపించారు. జనవరిలో మొదలైన ఈ కాల్ సెంటర్లో 63 మంది టెలికాలర్లలో పనిచేస్తున్నారు. వీరంతా నార్త్ ఇండియాకు సంబంధించిన వారుగా పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు నిజం బయటపడింది. సోషల్ మీడియాలో టెలికాలర్స్ రిక్రూట్మెంట్ పేరుతో ప్రకటనలు జారీ చేయటంతో చాలామంది నార్త్ ఇండియాకు సంబంధించిన వారు ఈ ప్రకటనను చూసి ఇక్కడ చేరారు. వీరికి కొన్ని రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఏ తరహా లో యూఎస్ సిటిజెన్సను టార్గెట్ చేయాలిశా% ఎలా వారి నుంచి ఎకౌంటు వివరాలు తెలుసుకోవాలి అనే దానిపై పూర్తి శిక్షణ ఇచ్చిన తరువాత ప్రతిరోజు ఒక 30 కాల్స్ చేయాలంటూ ఒకకొక్క టెలికాలర్ కు టార్గెట్ విధిస్తారు. ఒక రోజులో అందరూ టెలి కాలర్స్ నుంచి సుమారు 600కు పైబడి కాల్స్ అమెరికన్ సిటిజన్స్ కు వెళ్తున్నాయి. అయితే వీరి వద్ద పేపాలకు సంబంధించిన వినియోగదారుల డేటాఎలా వచ్చింది అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమికంగా దుబాయ్ లో ఉన్న ఒక నిందితుడి నుంచి ఈ డేటాను కొనుగోలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డేటా లో ఉన్న పేపాల్ వినియోగదారులకు తమ ఖాతాలోని డబ్బు డెబిట్ అయినట్లు నకిలీ సెంటర్ నుంచి ఒక మెసేజ్ పంపిస్తారు.ఒకవేళ లావాదేవీ జరుగుతుంటే వెంటనే పలానా నెంబర్ కి ఫోన్ చేయండి అంటూ వీరి ఫోన్ నెంబర్ ను అక్కడ జతపరుస్తారు. ఇది నిజమైన మెసేజ్ ఏమోనని నమ్మిన అమెరికన్ సిటిజన్ వెంటనే వీరిని సంప్రదిస్తారు. ఆ డబ్బు రిఫండ్ కావాలంటే కొంత డబ్బు చెల్లించాలి అంటూ వారిని ఒక ట్రాన్సలోకి తీసుకెళ్లి చెల్లింపులు చేపడుతున్నారు. ఇలా అమెరికా సిటిజెన్స్ ను టార్గెట్ చేస్తూ వారి డేటాను అపహరించి దానితో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు.ఇందులో టెలికార్స్ గా పని చేస్తున్న వారికి సైతం సైబర్ నేరం చేస్తున్నాం అని తెలిసినప్పటికీ వారు 30 వేల రూపాయల జీతం కోసం ఆశపడి పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. దీంతోపాటు నార్త్ ఇండియా నుంచి వచ్చిన ఈ టెలీకాలర్స్ అందర్నీ పగడ్బందీగా చూసుకుంటూ వచ్చారు. మాదాపూర్ లోని ఒక హాస్టల్ ని రెంటుకు తీసుకొని ఈ 63 మందిని ఒకే దగ్గర ఉంచి కేవలం వీరు బుక్ చేసిన క్యాబ్ ల్లో మాత్రమే వెళ్లే విధంగా ప్లాన్ చేశారు. అలా మొత్తం 63 మందికి విదేశాల్లో ఉన్న పేపాల్ కస్టమర్స్ ను ఎలా ట్రాప్ చేసి నేరాలకు పాల్పడాలో ట్రైన్ చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంలో బాధితులు మొత్తం అమెరికన్ సిటిజెన్స్ కావటంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులు త్వరలోనే యూఎస్ కాన్సిలేట్ కు ఉత్తరం రాయనున్నారు. మరోవైపు పేపాల్ యాజమాన్యాన్ని సైతం సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అలర్ట్ చేయనున్నారు.

# హైకోర్టుకే బోరుగడ్డ బురిడీ- గ్రేట్ ఎస్కేప్..!



అమరావతి : బోరుగడ్డ అనిల్ ఎక్కడ ఉన్నారు. ఏమయ్యారు. పలు కేసుల్లో ఉన్న బోరుగడ్డ అనిల్ ను పోలీసులు అరెస్ట్ చేసారు. తల్లి అనారోగ్యం కారణాలతో బోరుగడ్డకు గత నెల 15న బెయిల్ మంజూరైంది. ఇక,రాజమండ్రి జైలు నుంచి బోరుగడ్డ విడుదల అయ్యారు. తల్లికి చెన్నై అపోలోలో చికిత్స చేయించా లని గుంటూరు డాక్టర్ పేరుతో సర్టిఫికెట్ సమర్పించారు. దీంతో, ఈనెల 11వరకు బెయిల్ పాడి గింపు లభించింది. అయితే.. బోరుగడ్డ సమర్పించిన సర్టిఫికెట్ ఫేక్ గా గుర్తించారు. బోరుగడ్డ అనిల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావటంతో.. ఇప్పుడు బోరుగడ్డ ఎస్కేప్ వ్యవహారం సంచలనంగా మారింది.

బెయిల్ పైన బోరుగడ్డ : కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత బోరుగడ్డ అనిల్ కుమార్ ను గత అక్టోబర్ లో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. బోరుగడ్డ పైన అనేక కేసులు నమోదయ్యాయి. కాగా, పలు కేసుల్లో బెయిలు వచ్చినప్పటికీ... అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు నమోదు చేసిన కేసులో మాత్రం బెయిల్ రాలేదు. తన తల్లి పద్మావతికి అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. చికిత్స చేయించేందుకు వీలుగా బెయిల్ మంజూరు చేయాల ని కోరుతూ గత నెల 14న బోరుగడ్డ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో, న్యాయస్థానం ఫిబ్రవరి 15 నుంచి 28వరకు అతనికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా జైలు సూపరింటెండెంట్ వద్ద లొంగిపోవాలని ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు బోరుగడ్డ అనిల్ బెయిలు గడువు ముగియగానే జైలు సూపరింటెండెంట్ వద్ద లొంగిపోయారు.

నకిలీ సర్టిఫికెట్ : ఆ తరువాత తన తల్లి ఆరోగ్యం క్షీణించిందని, చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స చేయించాలని, మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఈనెల 1వ తేదీన అత్యవసరంగా హౌస్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి విచారణకు స్వీకరించారు. తన తల్లికి అత్యవసరంగా చెన్నై అపోలో ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయించాలని గుంటూరు లలిత సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి చీఫ్ కార్డియాల జిస్ట్ పీవీ రాఘవశర్మ మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చారని పేర్కొంటూ.. ఆ సర్టిఫికెట్‌ను ఆయన తరఫు న్యాయవాది కోర్టు ముందు ఉంచారు. ప్రస్తుతం ఆమె చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వివరించారు. కాగా, కోర్టుకు సమర్పించిన మెడికల్ సర్టిఫికెట్ నిజమై నదో, కాదో అనే సమాచారం తనకు లేదని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్పష్టం చేశారు.

బోరుగడ్డ ఎస్కేప్ : ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి మెడికల్ సర్టిఫికెట్ వాస్తవికతను పరిశీలిం చేం దుకు ప్రాసిక్యూషన్‌కు అనుమతిం చారు. తప్పుడు ధ్రువపత్రం అని తేలితే తగిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5వరకు మధ్యంతర బెయిల్ పొడిగి స్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా, బోరుగడ్డ సమర్పించిన డాక్టర్ సర్టిఫికెట్ పైన పోలీసులు విచారణ చేసారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రంగంలోకి దిగడంతో అసలు విషయం బయటపడింది. గుంటూరు లలితా ఆస్పత్రిలో అనిల్ తల్లి పద్మావతి అసలు చేరనేలేదని.. .ఎలాంటి సర్టిఫికెట్ ఇవ్వలేదని వెల్లడైంది. దీంతో, బోరుగడ్డ అనిల్ కోసం పోలీసులు ప్రయత్నా లు మొదలుపెట్టారు. అనిల్‌తోపాటు ఆయన తల్లి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తోందని సమాచారం. దీంతో, 11వ తేదీన బోరుగడ్డ తిరిగి వస్తారా రారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# Chandrababu Naidu's Impact on Sports: Sania Mirza's Tribute



During a notable assembly at the 2025 Republic Plenary Summit, both Chandrababu Naidu and tennis icon Sania Mirza were highlighted figures. Naidu, recognized for his visionary leadership, has been instrumental in advancing various sectors, including sports, in Southern India. Mirza, a celebrated athlete, acknowledged the pivotal role Naidu played during her formative years, attributing her successful career to the support and opportunities facilitated by his administration. The presence of these two personalities underscored the symbiotic relationship between political leadership and sports development.Sania Mirza reminisced about the early days of her tennis journey, emphasizing the significant support from Chandrababu Naidu, who was the Chief Minister of Andhra Pradesh at the time. Mirza pointed out the stark contrast between the opportunities available then and now, highlighting Naidu's exceptional efforts in promoting sports. "Chandra Babu Naidu garu was the chief minister while I was growing up back then. I had wonderful interactions with him. We were one of the few states when I was younger, compared to other states, that actually incredible sporting ventures like National Games. We are talking about 25 years ago," Mirza shared, shedding light on the then unique position of Andhra Pradesh in nurturing sports talent.The dialogue at the summit brought to the forefront the evolution of sports sponsorship in India, with corporate companies now actively supporting athletes. This shift was contrasted with the scenario decades ago when such backing was scarce. The discussion revolved around Naidu's foresight and initiative in promoting sports, which not only enhanced the infrastructure for various athletic disciplines but also laid a foundation for future champions like Sania Mirza. The conversation concluded with an acknowledgment of Naidu's role as a catalyst in the development of sports infrastructure and talent in Southern India, highlighting his contribution beyond the conventional domains of politics and industry.

# Layoffs Reach Highest Levels Since 2020

Job cuts in the U.S. surged in February reaching their highest level since July 2020. Recent reports revealed that around 172,000 layoffs were announced last month, marking the worst February for job losses since 2009. The majority of these layoffs were in government positions mainly due to actions taken by the Department of Government Efficiency (DOGE) led by Elon Musk.More than 62,000 government jobs were eliminated in February, accounting for over a third of the total layoffs. In the first two months of 2025 nearly 221,000 jobs were cut across various sectors. This marks the worst start to a year for layoffs since the Great Recession in 2009. Andrew Challenger, the senior vice president of the firm pointed to DOGE's cost-cutting measures canceled government contracts, economic uncertainties and private bankruptcies as key reasons for the sharp rise in job losses.Layoffs in the federal sector skyrocketed by 41,311% compared to the same period in 2024. This is largely due to policies introduced by President Donald Trump and Musk, who have pushed for reducing government spending. Agencies such as the Department of Defense and the U.S. Forest Service have been significantly affected by these cuts.

# Navigating SSN Challenges for L1 Visa Holders!




For L1 visa holders arriving in the U.S. to start work, acquiring a Social Security Number (SSN) promptly is a critical step. This process, while seemingly straightforward, can often become complex and unpredictable. It is not uncommon for first-time applicants to face bureaucratic hurdles, with some Social Security Administration (SSA) offices requiring additional proof of work authorization or delaying processing. This unpredictability underscores the importance of being prepared and seeking information from the SSA office where one plans to apply.The flexibility of the SSN application process allows newcomers to choose any SSA office nationwide, regardless of their job's location. This means that whether one is destined to work in Michigan or Hawaii, they have the liberty to apply for an SSN in a state that is most convenient for them. This flexibility is particularly beneficial for those who arrive in the U.S. months in advance of their job start date, enabling them to save time and resources by choosing a SSA office closer to their current location.Despite the convenience offered, it's vital for applicants to be mindful of the address they provide for the mailing of their SSN card. The SSA will dispatch the SSN card to the given address, which should ideally be in the state where one's employment is based. For instance, if the employment is in Michigan, using a Michigan address ensures the SSN card reaches the correct destination. Typically, the delivery of the SSN card is expected within two weeks, although mailing times may vary.Yet, for L1 visa holders, the journey doesn't end with simply choosing a convenient SSA office location. The application process itself can be daunting, especially for those navigating it for the first time. Variations in processing times across different SSA offices necessitate advance planning. Some offices might have longer processing times, making it crucial for applicants to factor this into their preparations.The SSN acquisition process forms just one part of the bureaucratic challenges that L1 visa holders face even before commencing their employment in the U.S. Calls for clearer guidelines and expedited processing are growing louder, as these would significantly smooth the transition for work visa holders. As it stands, while the theory suggests a straightforward path to obtaining an SSN, the practical experience can vary greatly, often mired in delays and additional requirements.In conclusion, L1 visa holders must navigate the SSN application process with care, understanding that while they can apply at any SSA office in the U.S., challenges may still arise. Planning, patience, and persistence are key in overcoming bureaucratic hurdles and ensuring a smooth start to their employment journey in the United States.

# India's Opportunity Amid U.S. Tariff Shifts




The imposition of higher tariffs by the United States on goods from China, Mexico, and Canada has opened a window of opportunity for Indian exporters to increase their presence in the U.S. market. With these countries facing challenges due to the new tariffs, India has the chance to step in and fill the gap with its cost-effective production and diverse range of products. The president of the Federation of Indian Export Organisations (FIEO) has emphasized the urgency of seizing this moment, indicating that time is of the essence for India to act.However, this opportunity is fleeting, and India must move quickly to take advantage of it. Delays in developing and implementing effective trade strategies could allow other countries, such as Vietnam, Bangladesh, and Indonesia, to capture the market. These nations have been rapidly enhancing their export infrastructure and trade agreements, positioning themselves as formidable competitors. India can leapfrog the need for new manufacturing setups under the 'Make in India' initiative by utilizing its existing manufacturing capabilities to meet the increased demand from the U.S.To fully leverage this situation, India needs to focus on expanding production in key sectors like textiles, pharmaceuticals, auto components, and electronics. Swift action leveraging current infrastructure could provide India with a significant advantage. Moreover, the government must take decisive steps to reduce export bottlenecks, improve trade facilitation, and offer incentives to vital sectors. These measures will help accelerate India's export growth.Strengthening manufacturing capabilities and ensuring compliance with U.S. standards are also crucial for making Indian products more competitive in the U.S. market. The U.S. tariffs present a not-to-be-missed chance for India, but it requires prompt and proactive government policies and agile business strategies to make the most of it. India might even consider reducing tariffs on U.S. imports to foster better trade relations and secure reciprocal benefits, thus making its exports more appealing.By strategically targeting the U.S. market, India can not only occupy the space left by Canada, China, and Mexico but also potentially capture a significant market share. This strategy could help mitigate the impact of lowered tariffs on U.S. imports in the long run. "The word 'tariff' may be a favorite of Donald Trump, as he has claimed several times, but it is also creating tremors worldwide. Investors are closely monitoring how these new tariffs will affect various sectors. Many are worried, but in every turmoil, the one who searches for opportunity is the wise one," exemplifies the broader context in which India's strategic moves play out.

# US Supreme Court Clears Way for Tahawwur Rana's Extradition to India



The US Supreme Court has made a decisive move by dismissing the emergency petition from Tahawwur Rana, who is convicted for his involvement in the Mumbai terror attacks, against his extradition to India. This petition, which Rana filed, citing concerns of potential torture in India, was one among the several legal avenues he pursued in an attempt to avoid extradition. Rana, a Canadian national of Pakistani descent, is currently incarcerated in a Los Angeles prison. Over the years, India has been actively seeking his return to face charges related to the 26/11 attacks.Rana had taken his case to various federal courts in the United States, all of which turned down his appeals. His efforts included a writ petition to the US Supreme Court on November 13, 2020, following his unsuccessful appeal in the US Court of Appeals in San Francisco. The US government responded to his Supreme Court writ with a 20-page affidavit, advocating for the petition's dismissal. The Supreme Court's decision to reject Rana's plea clears a significant hurdle for his extradition process, marking a critical step forward in India's long-standing efforts to bring him to justice.The push for Rana's extradition gained notable attention during Prime Minister Modi's visit to the US, where then-President Trump highlighted the US's intention to extradite "the most dangerous person accused of the 26/11 Mumbai terror attack" to India. Trump's statements hinted at a broader initiative to extradite criminals to India, suggesting that Rana's transfer could occur within the forthcoming months. This development reflects the ongoing cooperation between the US and India in combating terrorism and underscores the importance of international collaboration in ensuring justice for the victims of the Mumbai attacks.Rana's connection to the 26/11 attacks extends to his association with David Coleman Headley, identified as a principal architect of the attacks. Reports indicate that Rana assisted Headley, who had conducted reconnaissance missions in Mumbai prior to the attacks, by leveraging his travel agency as a cover for their activities. Their collaboration played a pivotal role in planning the terrorist attacks, leading to charges of terrorism and conspiracy against both individuals. Rana's arrest by FBI officers in Chicago came about a year after the tragic events in Mumbai, marking the beginning of a protracted legal battle that has culminated in the recent Supreme Court decision.

# U.S.-India Trade Talks: Car Import Tariffs at the Center of Negotiations

In the midst of ongoing trade negotiations between the United States and India, the issue of car import tariffs stands as a major point of contention. The U.S. has made a request for India to remove these tariffs altogether as part of a proposed trade agreement. However, India's response has been one of caution, expressing willingness to consider further reductions but stopping short of agreeing to eliminate them entirely. The current tariffs, which can soar as high as 110%, have been a longstanding barrier for foreign car manufacturers, including high-profile names like Tesla, whose CEO Elon Musk has voiced his frustrations over the restrictive policy.India's stance on the matter is influenced by concerns over the potential impact on its domestic car industry, which enjoys significant protection through these high tariffs. Local manufacturers, such as Tata Motors and Mahindra & Mahindra, have been vocal in their opposition to lowering tariffs, fearing it could undermine local investments and harm the industry. Despite this resistance, India has shown some flexibility in the past, evidenced by reduced tariffs on luxury motorcycles and a willingness to reconsider surcharges on high-end cars. This indicates a potential openness to negotiating a more favorable trade environment with the U.S., albeit with a cautious approach to protecting its own automotive sector.The trade talks are a reflection of the broader economic and diplomatic engagement between the U.S. and India, with both nations exploring ways to deepen their trade relationship while addressing mutual concerns. Indian Trade Minister Piyush Goyal's ongoing discussions in the U.S. signify the importance of these negotiations, as India evaluates the implications of adjusting its tariff policies. The U.S.'s push for zero tariffs on car imports highlights the challenges and opportunities inherent in forging a compromise that can benefit both countries.Complicating the dialogue is the backdrop of critical comments from prominent figures, including U.S. President Donald Trump, who has criticized India's high tariffs and hinted at the possibility of reciprocal measures. This rhetoric underscores the tension between the desire to access India's burgeoning car market and the need to protect domestic industries in both nations.As the negotiations proceed, the future of the U.S.-India trade relationship remains uncertain, with car import tariffs emerging as a key issue to be resolved. India's careful consideration of the U.S. request reflects its broader strategy of balancing international trade objectives with domestic economic priorities. The outcome of these discussions could have significant implications for the global automotive industry and the economic ties between two of the world's largest economies.

# Jagan's Remarks on Pawan Kalyan Spark Legal Action and Political Unity



YS Jagan's recent remarks about Deputy Chief Minister Pawan Kalyan, where he quipped, "Corporator Ki ekkuva, MLA Ki Thakkuva," have sparked a flurry of responses. His sarcastic tone did not go unnoticed and was promptly challenged by supporters of the ruling NDA. The incident, marked by Jagan's characteristic approach of stirring political debates with his comments and then returning to Bengaluru, has now escalated to legal realms. A group of Janasainiks, deeply offended by Jagan's words, lodged a complaint at the Dwarka Tirumala police station in Eluru, calling for legal action against the former chief minister for his derogatory statement.

**Political Statements Lead to Legal Complaints**

The action taken by the Janasainiks highlights the thin line between political rhetoric and what is considered offensive or derogatory enough to warrant police attention. They didn't stop at just filing a police complaint; they went on to stage protests at the local MPDO office, demanding that steps be taken against Jagan for his comments. This episode underscores the increasing tendency to seek legal recourse for political statements, demonstrating the heightened sensitivities in today's political climate. However, it's important to note that such remarks are often seen as part of the rough and tumble of politics, with little expectation of legal consequences.

**Unified Opposition Against Jagan**

Ironically, Jagan's attempt to disparage Pawan Kalyan may have had an unintended effect. Instead of isolating the Deputy Chief Minister, his comment has served to unite supporters of the Telugu Desam Party (TDP) and the Jana Sena Party (JSP). Both sets of supporters, provoked by Jagan's taunt, have come together to retaliate. This unification against a common adversary is a significant development, given the often fractious nature of political alliances and enmities. It suggests that political leaders' attempts to belittle opponents can sometimes backfire, fostering unity among those targeted.Despite the initial uproar and the subsequent legal complaint filed by the Janasainiks, it's clear that such political exchanges are becoming increasingly common. The expectation of any serious legal action being taken in matters like these remains low. The real takeaway from this episode is the rallying of TDP and JSP supporters in opposition to Jagan, showcasing how political dynamics continue to evolve in unexpected ways. The incident serves as a reminder of the powerful impact of words in the political arena and the unpredictable consequences they can trigger.

# Non bailable warrant against Ram Gopal Varma!



.....It is known that controversial director, Ram Gopal Verma is one of the most aggressive and propagative personalities in Indian cinema. To mess with people and a different scenarios, which often lands him in deep trouble.However, on a personal front, Varma has been delivered a rude shock as the Andheri court has issued a non bailable warrant against him over a check bounce case that was filed earlier.Going into the story, a private company filed a case against Ram Gopal Varma back in 2018, saying that the check that he issued to them was not cleared and got bounced later. Subsequently, a check bounce case was filed against Ram Gopal Varma and it has now reached the court of Law.The original case that was filed against Varma has a financial compensation of ?3.72 lakh towards the victim. However, this decision was challenged by Ram Gopal Varma in the court, as he said he is not complied to make compensation or serve the three months jail term that was sentenced to him by the court.However, this appeal from Varma was not encouraged by the Andheri court, which had consequently issued a non-bailable warrant against the controversial director. In this check bounce case. However, he will be able to appeal the same at a higher court, and the current proceedings have been adjourned till July 28.The plausible option here for Verma is to settle the case out of the court and close out the dispute before things turn more shaky and aggressive against him. But he is willing to fight the legal battle, which is an extremely excruciating process.










## మహ్మద్ షమీ ఎనర్జీ డ్రింక్ తాగడంపై దుమారం.. షామా మహ్మద్ కీలక ప్రకటన




భారత క్రికెటర్ మహ్మద్ షమీ రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉండకపోవడంపై తీవ్ర దుమారం చెలరేగింది. మంగళవారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ లో మహ్మదీ షమీ ఎనర్జీ డ్రింక్ తాగుతూ కనిపించాడు. ఈ మ్యాచ్ పవిత్ర రంజాన్ మాసంలో జరిగింది. 34 ఏళ్ల మహ్మద్ షమీ ఎనర్జీ డ్రింక్ సేవించడం చూసిన ముస్లిం మతపెద్ద మౌలానా షాబుద్దీన్ రజ్వే బరేల్వీ.. ఉపవాసం ఉండనందుకు షమీని "క్రిమినల్" అని అన్నాడు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకురాలు షామా మహ్మద్ షమీని సమర్థించారు.

**రోజా వివాదంపై షామా మహ్మద్ ఏమన్నారంటే?**

భారత కెప్టెన్ రోహిత్ శర్మ లావుగా ఉన్నాడని, అసమర్థుడైన కెప్టెన్ అని విమర్శించిన తర్వాత షామా మహ్మద్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు షమీ తరపున మాట్లాడుతూ మరోసారి వార్తల్లో నిలిచారు. షామా మహ్మద్ ఏఎన్ఐతో మాట్లాడుతూ.. "రంజాన్ సందర్భంగా ఇస్లాంలో చాలా ముఖ్యమైన విషయం ఉంది. మనం ప్రయాణిస్తున్నప్పుడు ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు. కాబట్టి మహ్మద్ షమీ ప్రయాణిస్తున్నాడు. అతను తన ఇంట్లో లేడు. అతను చాలా దాహం వేసే ఆట ఆడుతున్నాడు. క్రీడలు ఆడుతున్నప్పుడు ఉపవాసం ఉండాలని ఎవరూ పట్టుబట్టరు. చేసే పనులే చాలా ముఖ్యమైనవి." అని షామా మహ్మద్ షమీని సమర్థించారు.

**షమీని క్రిమినల్ గా ప్రకటించిన మౌలానా**

ముస్లిం మతపెద్ద అయిన మౌలానా షాబుద్దీన్ రజ్వీ బరేల్వీ.. మహ్మద్ షమీని క్రిమినల్ అంటూ ప్రకటించాడు."ఇస్లాంలో ఉపవాసం చేయడం బాధ్యత. ఎవరైనా ఉపవాసం చేయడం ఉద్దేశపూర్వకంగా మానేస్తే.. వారు పాపులతో సమానం. రంజాన్ మాసం రోజా(ఉపవాసం) ఉండడం అనేది తప్పక పాటించాల్సిన బాధ్యత. ఆరోగ్యవంతమైన పురుషుడు లేదా స్త్రీ రోజాను పాటించకపోతే వారు నేరస్థులు అవుతారు. భారత క్రికెటర్ మహ్మద్ షమీ మ్యాచ్ సమయంలో నీరు లేదా ఏదో డ్రింక్ తాగాడు. షమీ ఆట ఆడుతున్నాడంటే ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం. ఆరోగ్యంగా ఉన్న షమీ ఉపవాసం ఎందుకు చేయలేదు.అతడు పాపం చేశాడు. కాబట్టి అతడు నేరస్థుడు." అని మౌలానా షాబుద్దీన్ అన్నారు.షమీ ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. భారత జట్టులోని కీలక బౌలర్లలో షమీ ఒకడు. చాలా సందర్భాలలో షమీ తన బౌలింగ్ తో జట్టును విజయపథంలో నడిపించాడు. సెమీ-ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. స్టీవ్ స్మిత్ ను ఔట్ చేయడం ద్వారా షమీ మ్యాచ్ గమనాన్ని మార్చాడు. ఈ ఛాంపియన్స్ ట్రోపీలో 8 వికెట్లు తీసుకున్నాడు.

## పాక్ క్రికెటర్ కు ఘోర అవమానం.. క్రీజులోకి రాకముందే ఔట్.. ఎలాగంటే?

పాకిస్థాన్ దేశవాళీ క్రికెట్ మ్యాచ్ లో సౌద్ షకీల్ ఔటైన తీరుతో వార్తల్లో నిలిచాడు. సౌద్ షకీల్ మైదానంలోకి కూడా అడుగుపెట్టకుండానే ఔట్ గా ప్రకటించబడ్డాడు. ఈ విధంగా ఔట్ అయిన తొలి పాకిస్థానీ ఆటగాడిగా సౌద్ షకీల్ నిలిచాడు. ప్రెసిడెంట్ కప్ ఫైనల్ లో మైదానంలోకి రాకుండానే సౌద్ షకీల్ ఔట్ అయ్యాడు.సౌద్ షకీల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఫైనల్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్.. పాకిస్థాన్ టెలివిజన్ తో తలపడింది. ఆ మ్యాచ్ లో పీటీవీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షాజాద్ రెండు బంతుల్లో రెండు వికెట్లు పడగొట్టడం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ పరిస్థితిని మరింత దిగజార్చాడు. ఈ నేపథ్యంలో సౌద్ షకీల్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి రావాల్సి ఉంది. కానీ అతను మైదానంలోకి రాకముందే ఔటయ్యాడు. నిజానికి సౌద్ షకీల్ ను అంపైర్ టైమ్ ఔట్ గా ప్రకటించాడు. అంటే అతను సమయానికి క్రీజులోకి చేరుకోలేకపోయాడు. మూడు నిమిషాల సమయం దాటిపోవడంతో పీటీవీ కెప్టెన్ అంపైర్ కు అప్పీల్ చేయగా ఔట్ ఇచ్చాడు. పాక్ క్రికెట్ చరిత్రలో ఈ విధంగా ఔటైన మొదటి క్రికెటర్ గా సౌద్ షకీల్ నిలిచాడు. ఈ విధంగా ఔటైన క్రికెటర్లలో ప్రపంచవ్యాప్తంగా ఏడో క్రికెటర్ కావడం గమనార్హం.క్రికెట్ లో బ్యాటర్ 10 రకాలుగా ఔట్ కావచ్చు. అందులో ఒకటి టైమ్ ఔట్. ఈ రూల్ ప్రకారం.. ఒక జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆ జట్టు వికెట్ కోల్పోతే.. కొత్త బ్యాటర్ తదుపరి బంతిని 3 నిమిషాల్లోపు ఆడాలి. బ్యాటర్ అలా చేయకపోతే ప్రత్యర్థి జట్టు టైమ్ ఔట్ కోసం అంపైర్ కు అప్పీల్ చేసుకోవచ్చు. ఈ క్రమంలో బ్యాటర్ ఔట్ గా పరిగణించబడతాడు. సౌద్ షకీల్ విషయంలో అదే జరిగింది.క్రికెట్ లో టైమ్ ఔట్ చాలా సాధారణం. కానీ 2023 వన్డే ప్రపంచ కప్ లో బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ లో షకీబ్ అల్ హసన్.. శ్రీలంక బ్యాటర్ ఏంజెలో మాథ్యూస్ ను టైమ్ ఔట్ చేసినప్పుడు ఇది వెలుగులోకి వచ్చింది. బ్యాటర్ ఔటైన తర్వాత మాథ్యూస్ హెల్మెట్ పట్టి విరిగిపోవడం వల్ల తదుపరి మూడు బంతులను ఆడలేకపోయాడు. ఈ క్రమంలో షకీబ్ టైం ఔట్ కోసం అంపైర్ కు అప్పీల్ చేశాడు. ఆ తర్వాత మాథ్యూస్ ఒక్క బంతి కూడా ఆడకుండానే వెళ్లిపోవాల్సి వచ్చింది. ఈ విధంగా అంతర్జాతీయ క్రికెట్ లో టైం ఔట్ కారణంగా ఔటైన మొదటి ఆటగాడిగా మాథ్యూస్ నిలిచాడు.

# మూవీ రివ్యూ : ఛావా




**నటీనటులు: విక్కీ కౌశల్-రష్మిక మందన్నా-అక్షయ్ ఖన్నా-డయానా పెంటీ- ప్రదీప్ రావత్-నీల్ భూపాలం-అశుతోష్ రాణా-దివ్య దత్తా తదితరులు**
**సంగీతం: ఏఆర్ రెహమాన్**
**ఛాయాగ్రహణం: సౌరభ్ గోస్వామి**
**నిర్మాత: దినేశ్ విజాన్**
**రచన: లక్ష్మణ్ ఉటేకర్-రిషి విర్మాని-కౌశబ్ సవార్కర్-ఉన్మన్ బాంకర్-ఓంకార్ మహాజన్**
**దర్శకత్వం: లక్ష్మణ్ ఉటేకర్**

**ఛావా.. గత మూడు వారాలుగా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర ప్రభంజనం సృష్టిస్తున్న హిందీ చిత్రం. ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ రూపొందించిన చిత్రమిది. ఇప్పుడీ సినిమాను గీతా ఆర్ట్స్ సంస్థ తెలుగులోకి తీసుకొచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** ఛత్రపతి శివాజీ మరణంతో ఈ కథ ఆరంభమవుతుంది. శివాజీ చనిపోవడంతో మరాఠా సామ్రాజ్యం కుప్పకూలిపోతుందని మొఘల్ రాజు భావించి ఔరంగజేబు (అక్షయ్ ఖన్నా) సంబరాలకు సిద్ధమవుతాడు. కానీ శివాజీ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన తనయుడు శంభాజీ (విక్కీ కౌశల్).. మొఘలులకు అడ్డుగోడగా నిలుస్తాడు. మొఘల్ సామ్రాజ్యం మీద తన సైన్యంతో దాడి కూడా చేస్తాడు. ఐతే శంభాజీని ఎలాగైనా పడగొట్టాలని పంతం పట్టిన ఔరంగజేబు.. అది అంత తేలిక కాదని అర్థం చేసుకుంటాడు. దీంతో కుట్రపూరితంగా శంభాజీని పడగొట్టడానికి ఎత్తుగడ వేస్తాడు. మరి ఆ ప్రయత్నంలో అతను విజయవంతం అయ్యాడా.. శంభాజీ ఔరంగజేబు చేతికి చిక్కాడా.. చివరికి అతడి కథకు ముగింపేంటి అన్నదే 'ఛావా'.

**కథనం-విశ్లేషణ:** ఛావా.. దేశవ్యాప్తంగా మూడు వారాలుగా మార్మోగిపోతున్న పేరిది. ఉత్తరాది జనాలు ఈ సినిమా చూసి థియేటర్లలో ఉద్వేగానికి గురవుతున్న తీరు చూసి.. నిజంగా అంత గొప్పగా ఏముంటి సినిమాలో అని మన వాళ్లలో కూడా కుతూహలం కలిగింది. కొంచెం ఆలస్యం అయినా దీన్ని ఇప్పుడు గీతా సంస్థ తెలుగులోకి తీసుకొచ్చింది. అయితే రాజులు.. రాజ్యాల కథలు మనకు కొత్తవి కావు. అందులోనూ 'బాహుబలి' ఇచ్చిన హై తర్వాత.. ఇలాంటి ఓ కథతో మనవాళ్లను మెప్పించడం సవాలుగా మారింది. వివిధ భాషల నుంచి భారీ ప్రయత్నాలు కొన్ని బెడిసికొట్టాయి కూడా. బాలీవుడ్ నుంచి కూడా 'బాజీరావు మస్తానీ' లాంటి సినిమాలు వచ్చాయి. వెళ్లాయి. కానీ పెద్దగా స్పందన లేకపోయింది. ఐతే 'ఛావా' వాటన్నింటికీ భిన్నం. 'బాహుబలి'లా ఇందులో భారీతనం ఉండదు. ఇదేమీ విజువల్ వండర్ అనిపించదు. సంభ్రమాశ్చర్యాలకు గురి చేసే సన్నివేశాలుండవు. కానీ భావోద్వేగాలను పతాక స్థాయికి తీసుకెళ్లి ప్రేక్షకులను కదిలించడంలో మాత్రం 'ఛావా' ఏ గొప్ప సినిమాకూ తీసిపోదు. ఎక్కడా కథ నుంచి పక్కకు వెళ్లకుండానే హీరో పాత్రకు అదిరిపోయే ఎలివేషన్ ఇవ్వడంలో దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ విజయవంతం అయ్యాడు. ఇక ఎమోషనల్ హై గురించి చెప్పాల్సిన పనే లేదు. ఈ కథతో కనెక్ట్ అయిన వాళ్లకు సినిమా చివరికొచ్చేసరికి గుండె బరువెక్కి.. కళ్లు తడి అవ్వడం ఖాయం.

చరిత్రను ఎవరికి నచ్చినట్లు వాళ్లు రాసుకున్నట్లే.. సినిమా కథలను సైతం ఎవరికి నచ్చిన శైలిలో వాళ్లు చెబుతారు. 'ఛావా' కూడా ఒక కోణంలో సాగే కథ. మొఘల్ రాజుల గురించి మనం పుస్తకాల్లో చదువుకున్నది ఒకటైతే వాస్తవంగా జరిగింది వేరనే కోణంలో ఈ కథను నరేట్ చేశారు. వాళ్ల దురాగతాలకు అడ్డుగా నిలిచిన ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ కథను వీరోచితంగా చూపించాడు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్. భారత దేశం మొత్తాన్ని ఇస్లాం రాజ్యంగా మార్చడం కోసం ఇక్కడి రాజ్యాల మీద ఔరంగజేబు పాశవికంగా దాడి చేస్తున్న దశలో అతడికి ఎదురు నిలిచిన శివాజీ హఠాత్తుగా మరణించిన దగ్గర ఈ కథ మొదలవుతుంది. శివాజీ మరణంతో ఇక తనకు ఎదురు లేదనుకున్న దశలో ఔరంగజేబుకు శంభాజీ ఎలా ఎదురు నిలిచి పోరాడాడన్నది చాలా ఎగ్జైటింగ్ గా చూపించారు 'ఛావా'లో. శివాజీ గురించి చెప్పడానికి చాలా చరిత్ర ఉంది కానీ.. ఆయన తనయుడు శంభాజీ గురించి సామాన్య జనానికి తెలిసింది తక్కువ. చరిత్రలో ఏముందో కానీ.. ఈ సినిమాలో అతడి పాత్రను చూస్తుంటే మాత్రం ఉద్వేగం కలుగుతుంది. తన వీరత్వాన్ని చాటే తొలి ఎపిసోడే ఒక క్లైమాక్స్ చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తుంది. శత్రువుల మీద సింహంలా పడిపోవడమే కాదు.. నిజంగా ఓ సింహంతోనే పోరాడే సన్నివేశం హీరో పాత్రకు అదిరిపోయే ఎలివేషన్ ఇస్తుంది.

ఐతే హీరో ఇంట్రో ఎపిసోడ్ తర్వాత కథనం కొంచెం నెమ్మదిగానే నడుస్తుంది. కోట లోపలి వ్యవహారాలు.. సన్నివేశాలు కొంచెం మామూలుగానే సాగిపోతాయి. ఔరంగజేబు పాత్ర అప్పుడప్పుడూ మెరుపులు మెరిపిస్తుంటుంది. ప్రథమార్ధం అయ్యేసరికి 'ఛావా' ఓ మోస్తరుగానే అనిపిస్తుంది. హిందీ ఆడియన్స్ అంతగా ఉద్వేగానికి గురయ్యేంతగా ఏముంది ఇందులో అనిపిస్తుంది. కానీ అసలు కథ తర్వాతే మొదలవుతుంది. ఔరంగజేబు మీద శంభాజీ తన సైన్యంతో మెరుపు దాడులు చేసే సీన్లతో 'ఛావా' ఊపందుకుంటుంది. ఇక ఆ తర్వాత తనకు వ్యతిరేకంగా కుట్ర జరిగి శత్రు సైన్యం శంభాజీ మీదికి దాడికి వచ్చినపుడు అతను ఎదురు తిరిగి పోరాడే సన్నివేశం అద్భుతమే. ఆ పాత్ర తాలూకు విశ్వరూపం అప్పుడే చూస్తాం. విక్కీ నటన అయితే పతాక స్థాయికి చేరుకుందక్కడ. శంభాజీ శత్రువుల చేతికి చిక్కగానే.. ఇంకేముంది కథ ముగిసింది కదా అనుకుంటాం. కానీ అక్కడ్నుంచి ఓ అరగంట పాటు కథను నడిపించి ప్రేక్షకుల గుండెల్ని మెలిపెట్టేశాడు దర్శకుడు. ఆ సన్నివేశాల గురించి చెప్పడం కాదు.. నేరుగా చూడాల్సిందే. 'ఛావా' ఎందుకు అంతమందిని కదిలించేసిందో చివరి అరగంటలోనే తెలుస్తుంది. ద్వితీయార్ధం 'ఛావా' స్థాయిని అమాంతం పెంచేస్తుంది. ఈ కథను చెప్పడంలో ఎంచుకున్న కోణం కొందరికి అభ్యంతరకంగా అనిపించొచ్చు. ఇందులో చూపించిందంతా నిజమా కాదా అనేది చర్చనీయాంశం. కానీ చెప్పాలనుకున్న కథను మాత్రం 'ఛావా' బృందం చాలా పకడ్బందీగా చెప్పింది. ఇలాంటి ఎమోషనల్ హై అందించే సినిమాలు అరుదే.

**నటీనటులు:** విక్కీ కౌశల్ తన కెరీర్లోనే కాదు.. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే ప్రత్యేకంగా నిలిచిపోయే పెర్ఫామెన్స్ ఇచ్చాడు శంభాజీ పాత్రలో. మరాఠా యోధుల పౌరుషానికి ప్రతీకగా నిలిచే పాత్రలో విక్కీ నటన గురించి ఎంత చెప్పినా తక్కువ. ఆ పాత్రలో జీవించేశాడతను. తన ఆహార్యం.. నడక.. తన చూపు.. అన్నీ ఒక పరాక్రముడైన రాజును చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తుంది. చివరి గంటలో విక్కీ నటన వేరే స్థాయిలో సాగింది. తనపై శత్రువులు దాడి చేసినప్పటి నుంచి చివరి వరకు విక్కీ నటనకు అలా కళ్లప్పగించి చూస్తుంటాం. విక్కీకి జోడీగా మహారాణి పాత్రలో నటించిన రష్మిక మందన్నా కొత్తగా కనిపిస్తుంది. ఇప్పటిదాకా ఆమె చేయని తరహా పాత్ర అది. తన పాత్ర నిడివి.. పరిధి తక్కువే అయినా.. కనిపించిన ప్రతి సన్నివేశంలోనూ కళ్లతో చక్కటి హావభావాలు పలికించి రష్మిక మెప్పించింది. ఇక ఔరంగజేబు పాత్రలో అక్షయ్ ఖన్నా నటన అద్భుతమే. ఎక్కువ మాట్లాడకుండా హావభావాలతోనే క్రూరత్వాన్ని పలికించడంలో అక్షయ్ తన నైపుణ్యాన్ని చాటాడు. సహాయ పాత్రల్లో అశుతోష్ రాణా.. ప్రదీప్ రావత్.. నీల్ భూపాలం.. మిగతా ఆర్టిస్టులందరూ కూడా బాగా చేశారు.

**సాంకేతిక వర్గం:** టెక్నికల్ గా 'ఛావా'లో హై స్టాండర్డ్స్ కనిపిస్తాయి. ఆర్ట్ వర్క్.. స్టైలింగ్ చాలా గొప్పగా చేశారు. సౌరభ్ గోస్వామి ఛాయాగ్రహణం కూడా కంటికి ఇంపుగా చాలా బాగుంది. ఏఆర్ రెహమాన్ సంగీతం కొంచెం మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. ఇలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న సినిమాల్లో మనకు అలవాటైన నేపథ్య సంగీతంతో పోలిస్తే రెహమాన్ కొంచెం భిన్నమైన శైలిలో మ్యూజిక్ చేయడం వల్లే ఈ మిశ్రమానుభూతి. కొన్ని చోట్ల ఆర్ఆర్ ఎమోషనల్ హై ఇస్తుంది కానీ.. కొన్ని చోట్ల మాత్రం సరిగా కుదరలేదనిపిస్తుంది. 'ఛావా' స్క్రిప్టును పకడ్బందీగా తీర్చిదిద్దింది లక్ష్మణ్ ఉటేకర్ అండ్ టీం. చరిత్రను వాళ్లు ఒక కోణంలో చూపించాలనుకున్నారు. అందుకు అనుగుణంగానే కథ.. పాత్రలు కనిపిస్తాయి. చూపించినదాంట్లో నిజాలెన్ని అబద్ధాలెన్ని అన్నది పక్కన పెడితే.. తాము ఎంచుకున్న కోణంలో కథను చాలా పకడ్బందీగా తీర్చిదిద్దారు. లక్ష్మణ్ టేకింగ్ అదిరిపోయింది. ముఖ్యంగా చివరి గంటలో అతను సన్నివేశాలను తీర్చిదిద్దిన తీరు గొప్పగా అనిపిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM